


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

గురువారం, 7 ఆగస్టు 2025

8 పేజీలు


# రమణీయం.. శ్రీవారి పవిత్రోత్సవం



**- పోటెత్తిన భక్తజనం - కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు**





**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్** : కోనసీమ తిరుమల వాడపల్లిలో మూడు రోజులుగా జరుగుతున్న శ్రీవారి పవిత్రోత్సవాలు బుధవారం పూర్ణాహుతి కార్యక్రమంతో ముగిసాయి.తొలుతగా స్వామివారిని వసంత మండపం లోకి తీసుకువచ్చి పండితులు ఖండవల్లి రాజేశ్వర వరప్రసాదాచార్యుల పర్యవేక్షణలో సంకల్పము, విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనము మహా శాంతిహెూమము ప్రయశ్చిత్త హెూమములు, మహా పూర్ణాహుతి పవిత్ర విసర్జన, మహదాశీర్వచనము, నీరాజన మంత్రపుష్పములు,తీర్థ ప్రసాద వితరణ మొదలగు కార్యక్రమములు శోభాయమానంగా నిర్వహించారు .అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులకు, సిబ్బందికి పట్టు పవిత్రాలు మెడలో వేశారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా పవిత్రోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,పశ్చిమగోదావరి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సమంతపూడి శ్రీరామరాజు, ఆనంది గ్రూప్, భారతీవిద్యాభవన్ ఛైర్మన్ ఉద్దరాజు విశ్వనాథరాజు,రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ సెక్రటరీ కొత్తా శ్రీనివాస్ గాంధీ, సురేష్ తదితరులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పవిత్ర తిరుమల తిరుపతి క్షేత్రం తరువాత వాడపల్లి చాలా గొప్ప ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రసిద్ధిగాంచి ఉభయ తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి భక్తులను ఆకర్షిస్తుందన్నారు. ఏడు వారాల వెంకన్నగా స్వామివారి మహిమతో భక్తుల కోరికలు నెరవేరుతున్నాయని, భక్తుల

- తరువాయి 2లో..

## 050 - రాజమండ్రి సిటీ అసెంబ్లీలో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ

- క్షేత్ర స్థాయి పర్యటనతో పిఎస్‌ల స్థల పరిశీలన
- అర్బన్ ఓటర్లకు మరింత సౌలభ్యం కల్పించే దిశగా 263 పోలింగ్ కేంద్రాల ప్రతిపాదన
- జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్** : రాజమండ్రి సిటీ 50 అసెంబ్లీ నియోజకవర్గంలో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియలో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మరియు 50-రాజమండ్రి అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీమతి పి.ప్రశాంతి బుధవారం క్షేత్రస్థాయిలో వివిధ పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.ఈసందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ, రాజమండ్రిసిటీ పరిధిలో ప్రస్తుతం 241 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మేరకు 2026 ప్రత్యేక సార్వత్రిక పునఃసమీక్ష ప్రక్రియను అనుసరించి ఓటర్ల జాబితాకు అనుగుణంగా వారికి సమీపంలో పోలింగ్ కేంద్రాలను అందుబాటులో ఉంచేలాచర్యలు తీసుకుంటున్నామని ఆమె తెలిపారు. రాజమండ్రి సిటీ అసెంబ్లీ నియోజకవర్గంలో హేతుబద్ధీ కరణలో భాగంగా 241 కేంద్రాలను

- తరువాయి 2లో..

## వాడపల్లి వెంకన్న ఆలయ అభివృద్ధిపై మంత్రి నారా లోకేష్‌తో చర్చించిన ఎమ్మెల్యే బండారు



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్** : కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వం స్వామివారి ఆలయ అభివృద్ధి, ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యాల కల్పనపై రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖామంత్రి నారా లోకేష్‌తో ఎమ్మెల్యే బండారుసత్యానందరావు చర్చించారు. ఉండవల్లిలోని మంత్రి నివాసంలో ఎమ్మెల్యే బండారు, యువనేత బండారు సంజీవ్‌లు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తెలుగురాష్ట్రాల్లో తిరుమల తరువాత అధికంగా భక్తులను ఆకర్షిస్తూ నిత్య కళ్యాణం,పచ్చ తోరణంగా భాసిల్లుతున్న వాడపల్లి అభివృద్ధి అంశమై

- తరువాయి 2లో..

# రోడ్డున పడేశారు..!








- బస్‌స్టాండ్ లేక విద్యార్థులు, ప్రయాణికులు ఇక్కట్లు..
- ముమ్మిడివరంలో ఆర్టీసీ నిర్లక్ష్యవైఖరి..
- సొంత స్థలం ఉన్నా గాలికొదిలిన ఆర్టీసీ..
- ప్రయివేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్తున్న విలువైన స్థలం..

**అమలాపురం,మేజర్‌న్యూస్** : ఒకప్పుడు ప్రయాణికులతో కళకళలాడే బస్టాండ్ అది.. వందలాది మంది విద్యార్థులు, ఉద్యోగులు అక్కడికి వచ్చే బస్సులు ఎక్కేవారు..కాకినాడ, విశాఖపట్నం వైపుగా వెళ్లే ఆర్టీసీ బస్సులన్నీ బస్‌స్టాండ్‌లోకి వెళ్లి కాసేపు ఆగేవి.. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి పూర్తిగా కనుమరుగయ్యింది..కోట్లాది రూపాయలు విలువచేసే సొంత స్థలం ఉన్నా ఉద్దేశ్యపూర్వకంగానే ఆర్టీసీ బస్టాండ్ స్థలాన్ని నిర్వీర్యం చేసిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సొంత జాగాలో ఇప్పటికే కొంత స్థలాన్ని లీజు ప్రాతిపదికన ఇచ్చేసిన ఆర్టీసీ ఉన్న స్థలంలో అయినా బస్‌కాంప్లెక్స్ నిర్వహణ చేపట్టాల్సి ఉండగా అది కూడా గాలికొదలడంతో పక్క స్థలంలో లీజుదారులు ఈస్థలాన్ని కూడా అనధికారికంగా వినియోగించుకోవడంతో ప్రజలు మండిపడుతున్నారు. ఇదిలా ఉంటే నిత్యం వందలాది మంది ప్రయాణికులు, విద్యార్థులు రోడ్లుమీదే బస్సులు ఎక్కేందుకు పడిగాపులు కాయాల్సివస్తుండగా ఎండకు ఎండుతూ వర్షానికి తడుస్తూ రోడ్డుచెంతనే వేచిచూడాల్సిన దుస్థితి కనిపిస్తోంది.. మహిళలు అయితే అత్యవసర సమయాల్లో మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు.. మొత్తం మీద ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యంతో ప్రయాణికులను రోడ్డునపడేశారు అన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి..

**ఒకప్పుడు వెళ్లే బస్సులు ఇప్పుడు వెళ్లవట**..ఒకప్పుడు ముమ్మిడివరం బస్‌స్టాండ్ పదుల సంఖ్యలో వచ్చిపోయే బస్సులతో

- తరువాయి 2లో..

# రమణీయం.. శ్రీవారి పవిత్రోత్సవం

మొదటిపేజి తరువాయి

తాకిడికి తగ్గ సౌకర్యాలు కల్పించలేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నా రు. వెల్లువలా తరలివస్తున్న భక్తులకు తగిన సౌకర్యాలు కల్పించాల్సినబాధ్యతప్రజాప్రతినిధులు, దేవస్థానం, అధికారులు, గ్రామస్తులు, దాతలు అందరి మీద ఉందన్నారు. భక్తుల సౌకర్యంకోసంవకుళమాత అన్నదానభవనంనిర్మాణం శరవేగంగా జరుగుతుందన్నారు. సుమారు 3వేలమంది ఒకేసారి స్వామివారి అన్న ప్రసాదం స్వీకరించే విధంగా త్వరలోభక్తులకు ఈఅన్నదాన కేంద్రం అందుబాటులోకి రానున్నదన్నారు. మాడవీధులను మరింత వెడల్పు చేసి భక్తుల ప్రదక్షిణలకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు సంబంధించిన పనులు త్వరలోనే మొదలవుతాయన్నారు. స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తిని పెద్దలు సూచించిన విధంగా తరలించి వాడపల్లి వచ్చిన ప్రతి భక్తుడు స్ఫూర్తి పొందేలా ఒక సెల్ఫీ కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నామన్నారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం శ్రీనివాసపురంలో 500 రూములు నిర్మించాలనుకుంటున్నామన్నారు. అలాగే అన్నదాన భవనంపక్కనే డార్మెటరీనిర్మాణం జరగనుందని తెలిపారు. ఆపక్కనే రూములు, టాయిలెట్ సౌకర్యాల ఏర్పాటు కూడా జరుగుతుందన్నారు. రూముల నిర్మాణానికి దాతలు ముందుకు వస్తున్నారని తెలిపారు. పశ్చిమగోదావరిజిల్లా రైస్‌మిల్లర్ సంఘం సెక్రటరీ కొత్త శ్రీనివాస్ ఒకరూమ్ నిర్మాణానికి రూ.10లక్షలు విరాళం ఇచ్చారని తెలిపారు. ఆయనను అభినందిస్తున్నట్టు తెలిపారు. రైస్ మిల్లర్స్ సంఘం అసోసియేషన్ అధ్యక్షులు రామరాజు సైతం వాడపల్లిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకుం టామని తెలిపారని అన్నారు. ఇందులో భాగంగా రూ.1.5 కోట్లతో వకుళమాత అన్నదాన భవనంలో సౌకర్యాలు ఏర్పాటు చేయాలని తాను ఆయనను కోరినట్లు తెలిపారు. ఇందుకు వారు సానుకూలంగా స్పందించి అసోసియేషన్‌తో చర్చించి తెలుపుతామని చెప్పారన్నారు. గోదావరి రివర్ ఫ్రంట్ ఏరియాలో మాస్టర్‌ప్లాన్ ప్రకారం రిసార్ట్స్ నిర్మించనున్నట్లు తెలిపారు. మరింత ఆధ్యాత్మికంగా,పర్యాటకంగా సైతం వాడపల్లి అభివృద్ధి అంశంలో మాస్టర్ ప్లాన్ ప్రకారం ముందుకు వెళ్తామన్నారు. తిరుమల వెళ్లి స్వామి దర్శనం చేసుకోలేనివారికి వాడపల్లే తిరుపతిగా భాసిల్లేలా సంప్రదాయబద్ధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అర్చకులను అభినందించారు. అనంతరం స్వామి వారి ప్రసాదంగాపవిత్రాలను ఎమ్మెల్యే బండారుకు అర్చకులు అందజేశారు. అనంతరం దేవస్థానం ఎదురుగా కోనేరు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాబోయే చైర్మన్ ముదునూరి వెంకటరాజు జిల్లా ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షులు కరుటూరి నరసింహారావు,మండల టిడిపిఅధ్యక్షులు కూసం పూడి రామకృష్ణంరాజు రాష్ట్ర టిఎన్‌టియుసి కార్య నిర్వాహక కార్యదర్శి ముళ్ళపూడి భాస్కరరావు, బిజెపి నాయకులు పాలూరి సత్యానందం మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల ఆకాంక్షలకు చిరునామా సీఎం సహాయ నిధి

### ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

**జీలుగుమిల్లి, మేజర్‌న్యూస్:** పేద ప్రజలకు ఆరోగ్య పరంగా ఎదురవుతున్న అత్యవసర అవసరాల నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి వరం లాంటిదని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు. బుధవారం బర్రింకలపాడులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన 15మంది లబ్ధిదారులకు రూ.1 లక్షల 27 వేల 485 విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ పేదల ఆశల తీరు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రభుత్వం నడుపుతున్నారు. రాజకీయాలు కాదు ప్రజల పాలనే లక్ష్యంగా పని చేస్తున్న కూటమి ప్రభుత్వం, ప్రతీ వ్యక్తికి చేయూతనందించడానికి నిబద్ధంగా ఉంది అని చెప్పారు. నియోజకవర్గ స్థాయిలో ఒక్కొక్కరి ఆరోగ్య సమస్యలను గుర్తించి అవసరమైనంతవరకూ సహాయాన్ని తీసుకురావడంలో



అనేక ప్రయత్నాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గడిచిన మాసాల్లో అనేక మంది వృద్ధులు, కిడ్నీ, క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులతో బాధపడుతున్నవారికి సీఎంఆర్‌ఎఫ్ ద్వారా సాయం అందేలా చొరవ తీసుకున్నారు. ప్రభుత్వ సహాయ పథకాలు రాజకీయ రహితంగా,పూర్తిగామానవతా దృక్పథంతో అందించ బడుతున్నా యని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. లబ్ధిదారులు వ్యక్తిగతంగా ఎమ్మెల్యే బాలరాజుకు ధన్యవాదాలు తెలియజేశారు.

# నిరుపయోగంగా ఆయుష్మాన్ భారత్ భవనం

**కొయ్యలగూడెం రూరల్,మేజర్‌న్యూస్ :** ' పేదలకు నాణ్యమైన వైద్యం అందిస్తాం' ఏ ప్రభుత్వం వచ్చినా చెప్పే మాట. కానీ ఆచరణ అమలుకు నోచుకోవడం లేదు. గత ప్రభుత్వం చేసినవి మేమెందుకు చేస్తామని ప్రజా ప్రతినిధులు చేతులు దులుపుకుం టున్నారా. చెప్పిన మాటలు ఇచ్చిన హామీలు ఏమవుతున్నా యంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు వైద్యాన్ని అందించేందుకు గత వైసిపి ప్రభుత్వం కొయ్యలగూడెం మండలం అంకాల గూడెం గ్రామంలో చేపట్టినటువంటి ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ ప్రారంభించారే తప్ప వైద్యం మాత్రం పాత భవనంలోనే అందిస్తు న్నారు. పేరుకే ప్రారంభించిన కాంట్రాక్టర్ చేతుల్లోనే ఉన్న వెల్నెస్ సెంటర్స్. నూతన భవనాల చుట్టూ పరిసరాలు పిచ్చి మొక్కలతో దర్శనమిస్తున్న సెంటర్స్. అంకలగూడెం గ్రామంలో మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు మొదలుపెట్టిన పనులు నేటికీ అసంపూర్తిగా నిలిచిపోవడంతో ప్రజల నుండి విమర్శలు వెలువెత్తుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరం దాటిన వాటిని పట్టించుకోకపోవడంతో భవనాలు పూర్తికాక మధ్యలో నిలిపివేయడంతో ప్రజా ధనం వృధా అయిపోయి అసంపూర్తిగా మిగిలిందంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసంపూర్తిగా ఉన్నటువంటి భవనాలపై కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. గ్రామంలో రామాలయం వద్ద వున్న వెల్నెస్ సెంటర్ ద్వారా గర్భిణీ స్త్రీలకు చిన్నారులకు ,వికలాంగులకు వృద్ధులకు అనేక రకాల అనారోగ్య సమస్యలతో వచ్చే వారికి నిలుచుటకు విశ్రాంతి తీసుకొనుటకు పాత భవనం వద్ద చోటు లేకపోవడంతో అసహనం వ్యక్తం చేస్తున్న బాధితులు. నూతన భవనం నిర్మించినచోట వాహనాల పార్కింగ్ , రెస్ట్ రూమ్ విశాలమైన ప్రదేశం ఉన్న చిన్న చిన్న సౌకర్యాలు లేక ప్లంబింగ్, విద్యుత్ సౌకర్యం లేకపోవడం. ఈ భవనం వినియో గంలోకి వస్తే పరిసర ప్రాంతాలైన, బోడుగూడెం,అంకాల గూ డెం, బర్కిట్ నగరం, ఊట్ల గూడెం, చుట్టుప్రక్కల గ్రామ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని భావించారు. దూర ప్రాంతాల ప్రజలకు ముందుగానే ప్రాథమిక చికిత్స అందించగలమని ధీమా వ్యక్తం చేస్తున్న సిబ్బంది. పాత భవనం శిథిలా వ్యవస్థకు చేరుకోవడంతో బీటలు వారి స్లాబ్‌పై నుంచి పెచ్చులు ఊడడంతో చికిత్సకి వచ్చే వారు భయందోళనకు గురిఅవుతున్నారని ప్రజలు తెలుపుతున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి నూతన భవనంలో నిలిచిపోయిన పనులను వెంటనే పునరుద్ధి ంచేల చర్యలుతీసుకొని వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

# 050 - రాజమండ్రి సిటీ అసెంబ్లీలో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ

మొదటిపేజి తరువాయి

పునఃపరిశీలించి, 5కేంద్రాల ప్రదేశ మార్పు,22కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు,62 కేంద్రాల విలీనం/తొలగింపు వంటి మార్పులు చేపట్టామన్నారు. తద్వారా మొత్తం 263 పోలింగ్ కేంద్రాలను రాజమండ్రి సిటీ నియోజక వర్గంలోప్రతిపాదించడం జరిగిందన్నారు. ఓటర్ల సంఖ్య, ఇంటి నంబర్లు, భౌగోళిక పరిస్థితులు, సౌకర్యాలు వంటి అంశాల ఆధారంగా ఓటర్ల నివాస ప్రాంతాలకు సమీపంలో పోలింగ్ కేంద్రాల ఏర్పాటును దృష్టిలో పెట్టుకుని ఈమార్పులు ప్రతిపాదించినట్లు తెలిపారు. ఈ క్రమంలో గెయిల్ ఆఫీస్,వాంబే గృహాలు, లిస్టర్‌పేట ప్రాంతాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలను ఓటర్ల నివాస ప్రాంతాలకు సులభంగా చేరుకునే సచివాలయం భవనాలు, మున్సిపల్ హై స్కూల్ భవనాలు తదితర సౌకర్యవంతమైన ప్రాంగణాలలోకి ఆయా పోలింగ్ కేంద్రాల మార్పులు చేర్పులు ఉన్నాయని తెలిపారు. మార్పులు చేర్పులు ఓటర్లకు మరింత సౌకర్యం కల్పించేందుకు తీసుకుంటున్న చర్యలలో భాగమన్నారు. అలాగే,మార్పులు చేర్పులపై రాజకీయ పార్టీల సూచనలు పరిగణనలోకి తీసుకుంటామని, వారి అభిప్రాయాల్ని స్వీకరించి తుది ప్రతిపాదనల రూపకల్పన జరుగుతుందని, ప్రజలకు సంబంధిత వివరాలను విస్తృతంగా తెలియ జేయడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. తూర్పు గోదావరి జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల పరిథిలో ప్రస్తుత పోలింగ్ కేంద్రాలు 1581 ఉండగా, వాటిలో ఆయా నియోజక వర్గాల ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ప్రతిపాదించిన పోలింగ్ కేంద్రాల ప్రాంతం మార్పు 18 , పేరు మార్పు 41, కొత్త కేంద్రాలు 217 , విలీనం/తొలగింపు 138 , మొత్తం మార్పులు జరిగినవి 414 హేతుబద్ధీకరణ జరిగిన అనంతరం 1798 పోలింగ్ కేంద్రాలు ప్రతిపాదించడం జరిగిందన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ పి. ప్రశాంతి గారితో పాటు రాజమండ్రి అర్బన్ తహసిల్దార్ పిహెచ్‌జీఆర్. పాపారావు, ఇతర అధికారులు, సిబ్బంది కూడా పాల్గొన్నారు.

# వాడపల్లి వెంకన్న ఆలయ అభివృద్ధిపై మంత్రి నారా లోకేష్‌తో చర్చించిన ఎమ్మెల్యే బండారు

మొదటిపేజి తరువాయి

మంత్రి లోకేష్‌తో ఎమ్మెల్యే ఈ సందర్భంగా చర్చించారు. ఆలయంలో మూడు రోజులపాటు జరిగిన పవిత్రోత్సవాలు గురించివివరించి స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు. ప్రసాద్ స్కీంలో వాడపల్లిని అభివృద్ధిచేయాలని విజ్ఞప్తి చేశారు. మంత్రిలోకేష్ సానుకూలత వ్యక్తం చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# రోడ్డున పడేశారు..!

మొదటిపేజి తరువాయి

కళకళలాడుతూ ఉండే పరిస్థితి ఉండేది.. ముమ్మిడివరం మెయిన్‌రోడ్డు నుంచి ఆర్టీసీ బస్‌స్టాండ్ స్థలంలోకి వెళ్లేందుకు ఒకప్పుడు 30అడుగుల సీసీ రోడ్డు ఉంది.. ఇప్పుడు కూడా అదే రోడ్డు అందుబాటులో ఉన్నప్పటికీ లోనికి బస్సులు వెళ్లే పరిస్థితి లేదనిఆర్టీసీ చెప్పుకు రావడం విడ్డూరంగా ఉందంటున్నారు స్థానికులు. ఈ రోడ్డు ఇన్‌గేట్‌గా మరో రోడ్డు ఔట్‌గేట్‌గా ఒకప్పుడు వినియోగించే పరిస్థితి ఉండగా దాన్ని పూర్తిగా ఆర్టీసీ గాలికి వదిలేయడంతో క్రమక్రమంగా ఆక్రమణలకు గురువుతోంది.. అయితే ఈ ఆక్రమణలను తొలగించి ఆపై ఆర్టీసీ తమ రోడ్డును స్వాదీన పరచుకుని యధాస్థితిలో బస్‌స్టాండ్ నిర్వహించుకునేందుకు వీలున్నా ఆదిశగా చిన్న ప్రయత్నం కూడా చేయడం లేదు. లీజుకు ఇచ్చిన స్థలంలో కల్యాణ మండపం నిర్మించగా అక్కడికి హైటెక్ బస్సులు సైతం వెళ్తుండగా భారీ వాహనాలు సైతం రాకపోకలు సాగిస్తున్నాయి.. అయితే ఆర్టీసీ అధికారులు మాత్రం లోనికి బస్సులు వెళ్లేందుకు రోడ్డు మార్గం సరిగ్గా లేదని చెప్పుకురావడం గమనార్హం..

**ఆక్రమణ చెరలోకి ఆర్టీసీ స్థలం..** ముమ్మిడివరం ఆర్టీసీ బస్టాండ్ ఉన్న స్థలం మొత్తం 1.65 ఎకరాలు కాగా అందులో 40.74 చదరపు గజాల స్థలం ప్రయివేటు వ్యక్తులకు లీజుకు ఇచ్చారు. ఇంకా మిగిలిన స్థలం 39.13 చదరపు గజాల స్థలం ఆర్టీసీ స్వాదీనంలో ఉండగా ఈ స్థలానికి ఎటువంటి భద్రత లేకపోవడంతో క్రమ క్రమంగా ఆక్రమణకు గురవుతోంది.. అంతే కాకుండా లీజుకు తీసుకున్న ప్రయివేటు వ్యక్తే ఆర్టీసీ ఆదీనంలో ఉన్న స్థలాన్ని అనధికారికంగా వినియోగించుకోవడం కనిపిస్తోంది. అయితే ఆర్టీసీ బస్సులు రాకపోకలు సాగించేందుకు ఆటంకం లేకుండా లీజు దారులు వారికి కేటాయించిన స్థలాన్ని వినియోగించుకోవాల్సిఉండగా నిభందనలకు విరుద్ధంగా ఆర్టీసీ మిగులు స్థలాన్ని కూడా అనధికార వినియోగంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.. దీనిపై అధికారులు చర్యలు చేపట్టకపోవడంపై ప్రజలు మండిపడుతున్నారు. ఇదిలా ఉంటే లీజుకు ఇచ్చిన స్థలంలో నిర్మించిన కల్యాణ మండపంలో పార్టీ సమావేశం నిర్వహించిన నియోజకవర్గ శాసన సభ్యుడు ప్రభుత్వ స్థలంలో ఇంత జరుగుతున్నా కనీసం ఆరాతీయకపోవడంపై ప్రజలు విస్మయాన్ని వ్యక్తం చేస్తున్నారు. మరో పక్క ప్రయాణికుల ఇబ్బందులు స్థానిక ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు పట్టించుకోకపోతే ఉద్యమ బాట పడతామని సీపీఎం, సీపీఐ, బీజేపీ పార్టీల నాయకులు హెచ్చరించారు. దీనిపై ఆర్టీసీ రీజనల్ మేనేజర్‌ను వివరణ కోరగా బస్సులు వెళ్లే రోడ్డు మార్గం పూర్తిగా పాడయిపోయిందని, బస్సులు దిగబడిపోతున్నాయని, రోడ్డు ఆక్రమణలకు కూడా గురైందని చెప్పుకొచ్చారు. అయితే బస్టాండ్‌కు రాకపోకలు సాగించే ఇన్‌గేట్, ఔట్ గేట్‌కు వెళ్లే రోడ్డు మార్గంలో భారీ వాహనాలు, ప్రయివేటు బస్సులు రాకపోకలు సాగిస్తుండడం జరుగుతుండగా ఆర్టీసీ ఆర్‌ఎం వివరణ వేరేగా చెప్పడం కొసమెరుపు..

# పిండ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

### – అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఆడశిశు జననాల పట్ల వివక్షను అరికట్టే చర్యల్లో భాగంగా జిల్లాలో పిండ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ (పీసీపీఎన్డీటి) చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో పీసీపీఎన్డీటి చట్టం అమలుపై ఏర్పాటైన జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధ్యక్షతన జరిగింది. తొలుత గత సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలను చర్చించారు. అనంతరం లింగ నిర్ధారణ పరీక్షలు రూపుమాపేందుకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించే నిమిత్తం నూతనంగా ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్, వాట్సాప్ నెంబర్‌ల గోడ పత్రికను జిల్లా కలెక్టర్.. అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ఆడశిశు జననాల పట్ల వివక్షను అరికట్టేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఇందుకు సంబంధించి జిల్లాలో పీసీపీఎన్డీటి చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. కాకినాడ జిల్లాలో మొత్తం 17 ప్రభుత్వ, 141 ప్రైవేటు స్కానింగ్ సెంటర్లు ఉన్నాయన్నారు. అన్ని స్కానింగ్ సెంటర్లలో తనిఖీలు ముమ్మరంగా చేపట్టాలన్నారు. గత జులై నెలలో 27 ఆకస్మిక తనిఖీలు, 13 ఆపరేషన్లు చేయడం జరిగిందని ఆయన వివరించారు. అదేవిధంగా కొత్తగా ఏర్పాటు చేసేందుకు మూడు, రెన్యూవల్ కొరకు రెండు, యంత్ర పరికరాలు మార్పుకు రెండు, యంత్ర పరికరాలు యాడింగ్ ఒకటి, క్లోజర్ అనుమతులకు మూడు, ఉద్యోగుల మార్పుకు ఒకటి దరఖాస్తులకు కమిటీ ఆమెదం జారీ చేసిందన్నారు. ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1800- 425- 3368, వాట్సాప్ నెంబర్ 9494113365 కు సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. పీసీపీఎన్డీటి చట్టంలో నిర్దేశించిన నిబంధనలు అన్ని స్కానింగ్ సెంటర్లలో తప్పని సరిగా పాటించేలా చూడాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. సమావేశంలో డిఎంహెచ్ఓ డా.జె.నరసింహనాయక్, అధనపు ఎస్పీ ఎంజేవీ భాస్కర రావు, డీసీహెచ్ఎస్ డా. ఎస్.స్వప్న, డీఐవో డా.కెవి సుబ్బరాజు, ఎపీపీ డి.నాగబాబు, జీజీహెచ్ రేడియాలజీ హెచ్ఓడి డా. బి.అనురాధ, స్వచ్ఛంద ప్రతినిధులు కె.వెంకటరావు, పి.చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# మండల సమస్యలు బీజేపీ జిల్లా ఇంచార్జి దృష్టికి



**ఎటపాక, మేజర్ న్యూస్ :** మండలంలో వున్నా సమస్యలను బీజేపీ జిల్లా ఇంచార్జి దృష్టికి మండల బీజేపీ నాయకులు తీసుకెళ్లారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం నెల్లిపాక గ్రామంలో అల్లూరి సీతారామరాజు జిల్లా బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షురాలు మఠం శాంతి కుమారి మరియు జిల్లా ఇంచార్జి పుట్ట గంగయ్య ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ.స్వప్న కుమారి నాలుగు మండలాలు పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఎటపాక మండలంలో బిజెపి పార్టీ కార్యకర్తలు మరియు నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి, మండలంలో ఉన్న సమస్యలు అడిగి తెలుసుకొని, వాటి గురించి చర్చించి,అన్ని సమస్యలను జిల్లా అధ్యక్షురాలు మరియు జిల్లా ఇన్చార్జి దృష్టిలో పెడతారని నాయకులకు కార్యకర్తలకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం వెంకయ్య, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి నోములు రామారావు, యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మూడే సతీష్ నాయక్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లా ప్రసాద్, జిల్లా కార్యదర్శి మోదుగ పెరమయ్య, జిల్లా కార్యదర్శి బొర్రా కామేశ్వరి, రంపచోడవరం మార్కెట్ కమిటీ సభ్యులు గంధం జయమ్మ, ఎటపాక మండల అధ్యక్షులు నలజాల శ్యామ్ ప్రసాద్, ఎటపాక మండల ప్రధాన కార్యదర్శి పెనుబల్లి ప్రసాద్, మండల కార్యదర్శి దేగల ముత్యాలరావు, మండల ఉపాధ్యక్షులు కుంజా రమేష్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారని, కార్యక్రమం విజయవంతం అయింది అని ఎటపాక మండల అధ్యక్షులు నలజాల శ్యామ్ ప్రసాద్ పత్రికా ప్రకటనలో తెలిపారు.

# శ్రీలంకలో బందీలుగా ఉన్న మత్స్యకారుల విడుదలకు చర్యలు తీసుకోండి

### – శ్రీలంకలో భారత్ కాన్సుల్ జనరల్ అధికారికి ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ లేఖ

### – కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ అధికారులతో సంప్రదింపులు

**కాకినాడ, మేజర్‌న్యూస్ :** నావిగేషన్ వ్యవస్థలో ఏర్పడిన సాంకేతిక సమస్య కారణంగా దురదృష్టవశాత్తు శ్రీలంక దేశ సముద్ర జలాల్లోకి ప్రవేశించి బందీలుగా చిక్కుకున్న కాకినాడ చెందిన నలుగురు మత్స్యకారులను సురక్షితంగా స్వదేశానికి రప్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

ఈ మేరకు ఆయన బుధవారం శ్రీలంకలో భారత్ కాన్సుల్ జనరల్ అధికారి సాయి మురళికి లేఖ రాశారు. కాకినాడ జగన్నాధపురం చెందిన పంతాడి బ్రహ్మానందంతో పాటు మరో ముగ్గురు మత్స్యకారులు ఈనెల 2న తమిళనాడులో రెండు బోట్లను కొనుగోలు చేసి సముద్ర మార్గం ద్వారా కాకినాడ తీరం వైపు వస్తుండగా రెండు రోజుల తర్వాత నావిగేషన్ వ్యవస్థలో ఏర్పడిన సాంకేతిక సమస్య వల్ల దారి తప్పి అనుకోకుండా శ్రీలంక జలాల్లోకి ప్రవేశించడంతో కంకేసంతురై వద్ద శ్రీలంక నేవీ అధికారులు మత్స్యకారులను అదుపులోకి తీసుకున్నారని వివరించారు. ప్రస్తుతం జాఫ్నాలో రిమాండ్‌లో ఉన్న నలుగురు మత్స్యకారులను విడుదల చేసి సురక్షితంగా స్వదేశానికి రప్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఎంపి ఉదయ్ శ్రీనివాస్



మాట్లాడుతూ శ్రీలంకలో నిర్బంధంలో ఉన్న మత్స్యకారులను సురక్షితంగా స్వదేశానికి తీసుకొచ్చేందుకు తనవంతు కృషి చేస్తున్నానని, దీనిపై శ్రీలంకలో భారత రాయబార కార్యాలయ అధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరపడంతో పాటు కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ అధికారులతో మాట్లాడుతున్నానని, మత్స్యకారులు త్వరలోనే స్వదేశానికి తిరిగి వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### – డి.ఎస్.పి మురళీమోహన్



**ఆత్రేయపురం, మేజర్‌న్యూస్ :** బాలబాలికలు అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండి వ్యవహరించాలని కొత్తపేట డిఎస్పి సుంకర మురళీమోహన్ అన్నారు. బుధవారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సీఐ విద్యాసాగర్ ఎస్సై ఎస్.రాముతో కలిసి మహాత్మా గాంధీ కాలేజీలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మరియు సైబర్ నేరాలు గురించి రోజురోజుకూ ఎలా పెరిగిపోతున్నాయని, టెక్నాలజీని వాడుకొని నేరగాళ్లు డబ్బులు ఎలా దోచుకుంటున్నారని, వాట్సాప్, ఫేస్‌బుక్, ఇతర యాప్‌లు, లింకులు, ఈ మెయిల్స్‌తో హ్యాకర్లు మోసాలకు పాల్పడుతున్నారని, విద్యార్థులు, యువకులు అనవసర లింక్‌లను క్లిక్ చేయడంతో కలిగే అనర్థాలు, నష్టాల గురించి వివరించారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు డయల్ చేయాలని చెప్పారు. ఈ అవగాహన కార్యక్రమంలో మహిళా సంరక్షణ, శక్తి యొక్క విశిష్టమైన ఉపయోగాలు, విద్యార్థుల క్రమశిక్షణ, పేరెంట్స్, టీచర్స్, విద్యార్థుల మీద తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సెక్రెటరీ పి.ఎస్.రాజు, ప్రిన్సిపాల్ పివిఆర్, ఉపాధ్యాయులు ఉన్నారు.

# హిరోషిమా ఘటన మానవాళికి మచ్చ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** హిరోషిమా నగరంపై 1945 ఆగస్టు 6న అణు బాంబు వేయడంతో మానవాళి చరిత్రలో యుద్ధోన్మాదుల దురహంకారానికి దుర్దిన రోజు అని ఆర్మీ విశ్రాంత ఉద్యోగి ఎస్.శ్రీ నగేష్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అదబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో హిరోషిమా డే సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు.

రెండో ప్రపంచ యుద్ధం చివరి దశలో అమెరికా జపాన్ నగరమైన హిరోషిమాపై 1945 ఆగస్టు 6న అణుబాంబు వేయడంతో 1,29,000 మంది ప్రాణం కోల్పోగా వేలాదిమంది క్షతగాత్రులు అయ్యారన్నారు. ఆ బాంబు దాడిలో మరణించినవారి జ్ఞాపకార్థం ఆగస్టు 6న హిరోషిమా దుర్ఘటన దినంగా జరుపుకుంటామని శ్రీ నగేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదబాల రత్న ప్రసాద్, బుద్ధరాజు సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహన్‌రావుకి జగ్గిరెడ్డి ఘన నివాళి



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహన్ రావు జయంతి సందర్భంగా రావులపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఆయన చిత్రపటానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి, రామచంద్రపురం నియోజకవర్గ కోఆర్డినేటర్ పిల్లి సూర్య ప్రకాష్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజేష్ సేవలను గుర్తించిన జేజిఆర్ హాస్పిటల్ యాజమాన్యం



అన్నవరం, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా అన్నవరం గ్రామీణ వైద్యులు బేసిక్ హెల్త్ కేర్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ జిల్లా ప్రచార సహాయ కార్యదర్శి రాజాన రాజేష్ పార్వతి దంపతులకు జేజిఆర్ హాస్పిటల్ యాజమాన్యం ఘనంగా సన్మానం చేశారు. కాకినాడ జిల్లా పిఠాపురం జేజిఆర్ హాస్పిటల్ లో బేసిక్ హెల్త్ కేర్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో గ్రామీణ వైద్యులు రాజాన రాజేష్ పార్వతి దంపతులకు జేజిఆర్ హాస్పటల్ డాక్టర్ జోగ వీర బాలాజీ, డాక్టర్ జోగా శ్రీలత మరియు రాష్ట్ర అధ్యక్షులు కరెళ్ళ గణపతి రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధన్యుని సత్యనారాయణ (కోటిబాబు) చేతుల మీదుగా ఘనంగా సన్మానం చేశారు. ఈ సమావేశంలో బేసిక్ హెల్త్ కేర్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కరెళ్ళ గణపతి రావు మాట్లాడుతూ రాజాన రాజేష్ పార్వతి దంపతులు గ్రామీణ వైద్యులుగా మండపం, పారుపాక, అన్నవరం గ్రామాలలో వైద్య సేవలు అందిస్తూ గ్రామంలో మంచి పేరు తెచ్చుకున్నారని. పగలు రాత్రి అనే తేడా లేకుండా ఏ సమయంలోనైనా ఫోన్ చేస్తే ఇంటికి వెళ్లి తన వంతు వైద్య సేవలు అందిస్తున్నారని మరియు కరోనా సమయంలో గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించడమే కాకుండా ఉచితంగా కూరగాయలు, భోజనాలు, మజ్జిగ, మంచినీరు వంటి పంపిణీ కార్యక్రమాలు చేసిన గ్రామీణ వైద్యులు రాజాన రాజేష్ పార్వతి దంపతులకు సన్మానం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యులకు పిఠాపురం జేజిఆర్ హాస్పిటల్ డాక్టర్స్ , డాక్టర్ జోగా వీర బాలాజీ (ఎం.డి, జనరల్ మెడిసిన్, గోల్డ్ మెడలిస్ట్), డాక్టర్ జోగా శ్రీలత (ఎం.బి.బి.ఎస్, డిజిఓ)లచే సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం నకు బేసిక్ హెల్త్ కేర్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధన్యుని సత్యనారాయణ (కోటిబాబు), రాష్ట్ర కోశాధికారి యండపల్లి నాగేశ్వరరావు, రాష్ట్ర అభివృద్ధి కమిటీ చైర్మన్ మల్లాడి ఈశ్వరరావు. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వజ్రపు వినోద్ కుమార్, గ్రంధి వెంకటరమణ, దాసు, సతీష్, డాక్టర్ వైయస్ మరియు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా, మండలాల అధ్యక్ష కార్యదర్శులు, సుమారు 200 మంది బేసిక్ హెల్త్ కేర్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

# తల్లిపాలతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం

**– కూటూర్ అంగన్వాడి సెక్టార్ సూపర్వైజర్ వనజాక్షి**

**కూనవరం, మేజర్ న్యూస్ :** తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని కూటూరు అంగన్వాడి సెక్టార్ సూపర్వైజర్ వనజాక్షి అన్నారు. తల్లిపాలు వలన బిడ్డ మెదడు, నాడీ వ్యవస్థ చురుకుగా పనిచేస్తుందని అన్నారు. ఆగస్టు ఒకటి నుండి ఏడు వరకు నిర్వహిస్తున్న తల్లిపాలు వారోత్సవాల్లో భాగంగా కూనవరం మండలంలోని కూటూరు సెక్టార్ పరిధిలో రేగులపాడు సచివాలయం పరిధిలోని తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. తల్లిపాలు పుట్టిన శిశువుకు ఆరు నెలల పాటు క్రమం తప్పకుండా తల్లిపాలు ఇవ్వడం వల్ల శిశువులో వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఎదుగుదల కు తోడ్పడుతుంది అన్నారు. తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, తల్లులు, గర్భిణీలు, గ్రామస్తులు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.




# 12న విద్యార్థులకు నులిపురుగుల మాత్రలు వేయించాలి



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో అన్ని పాఠశాలలలో చదువుచున్న విద్యార్థులకు ఈ నెల 12వ తేదీన నులిపురుగుల మాత్రలు వేయించడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కార్యాలయం నుండి ఏజెన్సీ ప్రాంతంలోని 19 ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులతో నులిపురుగులు మాత్రలు పంపిణీ పై ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వీడియో కాన్ఫరెన్స్, టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో బాల బాలికలకు, అన్ని పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు ఈ నెల 12వ తేదీ మంగళవారం ఉదయం నుండి నులిపురుగుల మాత్రలు వేయించడం జరుగుతుందని, అదేవిధంగా నులిపురుగులు పిల్లలకు వేయించడం వలన కడుపులో ఉన్న నులిపురుగులు చనిపోయి బాల బాలికలు ఆరోగ్యకరంగా ఉంటారన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో బాల బాలికలకు నులిపురుగు మాత్రలు సగం ముక్క కాచి చల్లార్చిన నీళ్లతో కరగబెట్టి బాల బాలికలకు త్రాగించాలన్నారు. నులిపురుగుల మాత్రలు పంపిణీ చేసే విధంగా అడిషనల్ డిఎం అండ్ హెచ్ ఓ పర్యవేక్షించాలన్నారు. ఎవరికైనా జ్వరం వస్తే ప్రస్తుతం నులిపురుగులు మాత్రలు వాడకుండా 15 రోజుల తర్వాత నులి పురుగు మాత్రలు వేసుకునే విధంగా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డి.ఎన్.వి.రమణ, అడిషనల్ డిఎం అండ్ హెచ్ఓ డేవిడ్, వైద్యాధికారి కెవిన్ బాబు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండలంలోని గ్రామాల్లో మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని రావులపాలెం రూరల్ సీఐ విద్యాసాగర్ ఎస్ఐ ఎస్.రాము అన్నారు. బుధవారం మండలంలోని బొబ్బర్లంక సెంటర్ వెహికల్ చెకింగ్ చేయగా నలుగురు వ్యక్తులను మద్యం సేవించి బండి నడుపుతూ వచ్చినట్లు , డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేసి వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా సరే అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## చింతూరు డివిజన్‌లో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి స్వప్న కుమారి పర్యటన



**చింతూరు, మేజర్ న్యూస్ :** చింతూరు డివిజన్‌లో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి స్వప్నకుమారి పర్యటన బుధవారం చేయడం జరిగింది. ఈ పర్యటనలో భాగంగా చింతూరు లారీ ఆఫీసు ప్రాంగణంలో సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ ఒక తాటి మీదకు రావాలని, అలాగే బిజెపి పార్టీ సిద్ధాంతాలు ఎప్పుడూ ఉన్నతంగా ఉంటాయని అన్నారు. అదేవిధంగా ప్రతిఒక్కరు కూడా హర్ ఘర్ తీరంగా కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఇంటి మీద మన భారతీయ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ మండల కమిటీ పటిష్టంగా ఉండాలి అని, ఎటువంటి తారతమ్యాలు లేకుండా కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళ్లాలి అని, సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ దేశానికి, పార్టీకి మంచి పేరు తెచ్చేలా పార్టీ కార్యకర్తలు అందరూ తోడ్పడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చింతూరు బిజెపి మండల అధ్యక్షుడు బట్ట లక్ష్మయ్య రాజు, బిజెపి సీనియర్ నాయకులు మాజీ కార్యవర్గ సభ్యులు నామాల శ్రీనివాసరావు, బట్ట సుప్రజ, మండల నాయకులు ఆంజనేయులు, తమ్మినేడి రామారావు, రామర్ పాండియన్ బాలాజీ, జంపన్న రాజు, బక్క గణేష్, ఎర్రం కాశి, మోతుగూడెం ఈశ్వరరావు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్లు బిగించవద్దు - ప్రజా వేదిక ఆందోళన




**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** స్మార్ట్ మీటర్లు మా ఇంటికి బిగించవద్దు అటూ దివిలి–తిరుపతి సబ్ స్టేషన్ వద్ద ప్రజావేదిక ఆధ్వర్యంలో బుధవారం ఆందోళన నిర్వహించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేదారి నాగు మాట్లాడుతూ ఆదాని విద్యుత్ మీటర్లను మా ఇంటికి బిగించవద్దు అంటూ డిమాండ్ చేశారు. రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి తెలుపుతూ, ప్రజల అనుమతి లేకుండా ఆదాని విద్యుత్ మీటర్లు బిగించవద్దు అని తెలిపినా, కాని రూరల్ ప్రాంతం గోరింటలో ఇంటి యజమానుల అనుమతి లేకుండా స్మార్ట్‌మీటర్లు ఎలా బిగిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. తక్షణం బిగించిన స్మార్ట్ మీటర్లు తొలగించి, పాత మీటర్లు వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మగాపు నాగు, రామిశెట్టి సుబ్రహ్మణ్యం, దేవాడ పాపేశ్వరరావు, కృష్ణమూర్తి, క్రాంతికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# యువత సాధారణ జీవనం సాగిస్తూ ఉన్నత ఆలోచనలు కలిగి ఉండాలి

– స్వామి సేవ్యానంద మహారాజ్




**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం శ్రీరామకృష్ణ సేవా సమితి వారిచే "యువశక్తి జాతీయ శక్తి" అనే అంశంపై వ్యక్తిత్వ వికాస సదస్సు నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్.నాయుడు తెలిపారు. యువతకు స్వామి వివేకానంద మార్గదర్శకం కవాలని విద్యార్థి యువత తమ శక్తి సామర్థ్యాలను తెలివి తేటలను సరైన రీతిలో వినియోగించుకున్నప్పుడే జాతి బలోపేతం అవుతుందని – యువశక్తి జాతీయ శక్తి–అనే అంశంపై ఆదిత్య డిగ్రీ కళాశాలలో ప్రత్యేక వ్యక్తిత్వవికాస కార్యక్రమం జరిగింది. వివేకానంద ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన రాజమహేంద్రవారానికి చెందిన శ్రీ రామకృష్ణ సేవా సమితి స్వామీజీ సేవ్యానంద మహారాజ్ మాట్లాడుతూ విద్యార్థి యువత పుస్తకాలతో మేధస్సును పెంపొందించు కోవడంలో సమయాన్ని కేటాయించాలని నైపుణ్యవంతులైన యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు అవుతారని అన్నారు. విద్యార్థి యువత నిద్రాణమైన ఆత్మశక్తిని మేల్కొలిపి శక్తి వంతులుగా తయారు కావాలని అన్నారు. నేటి యువత కుటుంబ సభ్యులతో కంటె సోషల్ మీడియా, మొబైల్ గేమ్స్ లోనే ఎక్కువ సమయాన్ని వృధా చేస్తున్నారని, క్రమశిక్షణ, గొప్పవ్యక్తిత్వాన్ని అలవరచుకుని పుస్తకాలతో సాధన చేస్తూ, తమ శక్తి సామర్థ్యాలను పూర్తిస్థాయిలో వినియోగించుకుని అభివృద్ధిపథంలో నడవాలని పిలుపునిచ్చారు. తదుపరి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం పుస్తకాలను అందించారు. స్వామి వివేకానంద సాహిత్యాన్ని విద్యార్థి యువత చదవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్, కాకినాడ రామకృష్ణ సేవ సమితి బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు అభినందించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ అప్పారావు, సభ్యులు మహాలక్ష్మి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ , ఇంచార్జ్ మూర్తి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు, డి అశ్విని మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

# కానూరు పిహెచ్సి డాక్టర్ తేజశ్రీ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు

**పెరవలి, మేజర్ న్యూస్ :** కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కానూరు పిహెచ్సి వైద్యాధికారిని డాక్టర్ పి.తేజశ్రీ ఆధ్వర్యంలో ఆగస్టు 6 వ తేదీ బుధవారం కానూరు గ్రామంలో అంగన్వాడి 1, 2 సెంటర్స్ లో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు తల్లి పాలయొక్క ప్రాముఖ్యత వివరిస్తూ ముర్రి పాలు యొక్క విశిష్టత ప్రతి ఒక్క తల్లి తెలుసుకోవాలని అన్నారు, అప్పుడే పుట్టిన శిశువుకు గంటలోపు తల్లి ముర్రుపాలను త్రాగించాలి అని మరియు ముర్రి పాలు త్రాగుటవలన బిడ్డకు వ్యాధినిరోధక శక్తిని పెంచుతుంది బిడ్డ రోగాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంచుటకు ముర్రు పాలు ఉపయోగం ఉంటుందని మరియు తల్లికి కూడా ఆరోగ్యంగా ఉంటుందని అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ కే.జయమణి, యమ్పి హెచ్ఈఓ. ఏ.రాజమోహన్,సూపర్వైజర్ కే.వి.నాగేశ్వరావు,ఏయన్ ఎంటీ కోమలి, హెల్త్ అసిస్టెంట్ దుర్గాప్రసాద్, కానూరు 1,2 అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు, ఆశాలు పాల్గొన్నారు.



# నియోజకవర్గానికే అన్నపూర్ణేశ్వరి జ్యోతుల మణిమ్మ

## మండల టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు

–ఘనంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సతీమణి మణిమ్మ పుట్టినరోజు వేడుకలు



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ సతీమణి మణిమ్మ పుట్టినరోజు వేడుకలు జగ్గంపేట మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇర్రిపాక ఎమ్మెల్యే స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీను మణిబాబు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, టౌన్ టిడిపి అధ్యక్షులు పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, అడబాల వెంకటేశ్వరరావు, తదితరులు జ్యోతుల మణిమ్మ ను ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందించి ఆశీస్సులు తీసుకున్నారు. కోడలు జ్యోతుల లక్ష్మీదేవి, మనవడు జ్యోతుల అనీష్ నెహ్రూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గానికి అన్నపూర్ణేశ్వరిగా పేరు సంపాదించుకుని ఇంటికి ఎవరు వచ్చినా భోజనం చేసి వెళ్ళండి అంటూ పలకరించే మా అందరి అమ్మ జ్యోతుల మణిమ్మ పుట్టినరోజు సందర్భంగా మా అందరికీ పండగ దినంగా ఉందని ఆమె ఆధ్వర్యంలో ఇర్రిపాకను ఆధ్యాత్మిక కేంద్రంగా రూపొందించి నిత్యం శివకేశ్వర పూజించుకునే వీరి కుటుంబానికి ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని నిండు నూరేళ్ళ హాయ్ ఆరోగ్యాలతో మరెన్నో సేవా కార్యక్రమాలతో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్తకొండ బాబు, మండల తెలుగు యువత అధ్యక్షులు రాయి సాయి, వెలిశెట్టి బుజ్జి, వేములకొండ జోగారావు, పీలా మహేష్, నండ్ల చిరంజీవి, నేదురి గణేష్, పలివెల యేసు రాజు, వైభోగల శ్రీను, వాకా గోవింద్ రెడ్డి, ముక్కు పాలు బాబు, కొఠారి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# తను నేను ఓ ఐడి

– షార్ట్ ఫిలిం నేడు సాయంత్రం రిలీజ్..




**ధవళేశ్వరం, మేజర్ న్యూస్ :** రవిరాజు దర్శకత్వంలో శ్రీకాంత్ హీరోగా రాజశ్రీ హీరోయిన్గా షార్ట్ ఫిలిం తను నేను ఓ ఐడి గురువారం సాయంత్రం రిలీజ్ అవుతుంది అని అవత్ క్రియేషన్ వారు ఒక ప్రకటనలో తెలియచేసారు. ఇద్దరు లవర్స్ మధ్యన కలవడానికి, విడిపోవడానికి ఐడి కార్డ్ ఏం చేసిందో తెలుసుకోవాలనుకుంటే ఈ షార్ట్ ఫిలిం చూసి తెలుసుకుని ఎంజాయ్ చేస్తారని తెలియచేసారు. ఈ షార్ట్ ఫిలింను ప్రేక్షకులు అందరూ చూసి ఆదరించాలని ఈ సందర్భంగా రవిరాజు, శ్రీకాంత్, రాజశ్రీ కోరారు.

## కాపవరం అంగన్వాడీలో తల్లిపాల వారోత్సవాలు



**పెరవలి, మేజర్ న్యూస్ :** కాపవరం గ్రామంలోని అంగన్వాడి సెంటర్లో ఆగస్టు 6వ తేదీ బుధవారం తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బంటుమిల్లి రత్నాజీ, సెక్రటరీ మొహిద్దీన్, అంగన్వాడి సూపర్వైజర్ హసీనా, గ్రామ మహిళా పోలీస్ ఎస్కే చంద్రిక, ఏఎన్ఎం మనీ, ఎమ్మెల్ హెచ్పి సుచరిత, ఆశ వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొని తల్లిపాల విశిష్టత గురించి వివరించారు. కాపవరం అంగన్వాడి సెంటర్ అంగన్వాడి కార్యకర్త కన్యాకుమారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

## ఘనంగా జక్కంపూడి రామ్మోహన్ రావు 72వ జయంతి వేడుకలు



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** స్థానిక మాజీ శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు కార్యాలయంలో జగ్గంపేట గ్రామ ఉపసర్పంచ్ బండారు రాజా ఆధ్వర్యంలో మాజీ మంత్రివర్యులు జక్కంపూడి రామ్మోహన్ రావు 72వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జ్యోతుల రామస్వామి ఈ కార్యక్రమంలో జయంతిని పురస్కరించుకుంటూ జక్కంపూడి రామ్మోహన్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి ఘన నివాళులు అర్పించిన జ్యోతుల రామస్వామి మరియు జగ్గంపేట గ్రామ ఉపసర్పంచ్ బండారు రాజా మరియు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు అత్తులూరి సాయిబాబు ఈ సందర్భంగా మీడియా సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో బండారు రాజా మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి మరియు మాజీ మంత్రివర్యులు జక్కంపూడి రామ్మోహన్ రావు గురించి ఇన్ని సంవత్సరాలు గడిచినా కూడా చెరగని చిరునామాలు వీరు జక్కంపూడి రామ్మోహన్ రావు జగ్గంపేట నియోజకవర్గానికి సంబంధించి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు ప్రదాత అని తెలిపారు. ప్రజా నాయకుడిగా ప్రజల వెంట ఉంటూ ప్రజల మక్కువతో నిలిచే నాయకుడిగా ప్రజల ఆశాజ్యోతిగా ఇన్ని సంవత్సరాలు అయినా కూడా చెరగని పేరు జక్కంపూడి రామ్మోహన్ రావు అంటూ వర్ణించారు. ఆయన జయంతిని పురస్కరించుకుంటూ ఇంత ఘనంగా నిర్వహించుకోవడానికి సహకరించిన మాజీ శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు మరియు జ్యోతుల రామస్వామికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దోమల గంగాధర్, బుదిరెడ్డి చక్ర రావు, ఇళ్ల అప్పారావు కాపు, కంచి లక్ష్మణ్ దొర, నకిరెడ్డి నాగేశ్వరరావు, జాన్ వెస్లీ, చిట్టిమోని సత్యనారాయణ, జగ్గంపేట వైయస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలు జ్యోతుల చంటిబాబు అభిమానులు, జగ్గంపేట బండారు రాజా టీం పాల్గొన్నారు

# ప్రకృతి పరిరక్షణలో మియావాకి పద్ధతికి కలెక్టర్ ప్రశంస

**– సందర్శకుల రిజిస్టర్‌లో నమోదు చేసిన కలెక్టర్ పి.ప్రశాంతి**



**రాజానగరం, మేజర్‌న్యూస్ :** వనరుల సంరక్షణ, అకిరా మియావాకి మొక్కల పెంపకం కోసం సరైన సమయంలో చర్యలు తీసుకోవడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. బుధవారం రాజానగరం మండలంలో 25 సెంట్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన అకిరా మియావాకి మొక్కల పెంపకం ప్రదేశాన్ని, పామ్ పాంట్, ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్లను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ, ప్రకృతి పర్యావరణ పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా అకిరా మియావాకి మొక్కల పెంపకం ఒక విశిష్ట ఆలోచనామార్గమని పేర్కొన్నారు. సరైన వాతావరణంలో మొక్కల పెంపకాన్ని చేపట్టడం వలన మెరుగైన ఫలితాలు సాధించవచ్చని వివరించారు. రాజానగరం ప్రాంతంలో మొక్కల ఎదుగుదల తీరును పరిశీలించిన కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. నీటి నిల్వల సామర్థ్యం పెంచేలా పామ్ పాంట్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. అలాగే లిక్విడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ విధానం అమలులోనూ మరింత సమర్థతను తీసుకురావాలని, పరిధిని పెంచి నిర్వహణ వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని అధికారులకు సూచించారు. పొలం గట్లు వద్ద కూడా మొక్కల పెంపకం కోసం దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. అకిరా మియావాకి పద్ధతిలో మొత్తం 2,970 మొక్కలు నాటడం జరిగిందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. నాటిన మొక్కలలో జామి, వెంగం, బిల్లా, మర్రి, నర్ర, గిలగిల, మద్ది చెట్టు,తామర,మందార,దేవదారు,తులసి,వేప,గంధ తగర వంటి వివిధ రకాల మొక్కలు ఉన్నాయి. ఈ సందర్భంగా సందర్శకుల రిజిస్టర్‌లో క్షేత్ర స్థాయిలో అధికారులు, సిబ్బంది పనితీరు ను ప్రశంసిస్తూ వివరాలను కలెక్టర్ స్వయంగా నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ పి. ప్రశాంతి గారితో పాటు డ్వామా పీడీఎం నాగమల్లేశ్వరరావు,ఎంపీడీవో జె.ఎ.ఝాన్సీ, తహసిల్దార్ జి.ఎల్.ఎస్. ఝాన్సీ, డ్వామా ఫీల్డ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ విధానాన్ని అలవాటు చేసుకోవాలి

**– మండల వ్యవసాయ శాఖ అధికారి వై వి. గంగాధర్**

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ప్రతి రైతు తక్కువ ఖర్చు అయ్యే ప్రకృతి వ్యవసాయ విధానాన్ని అలవాటు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వై వి గంగాధర్ అన్నారు. బుధవారం పిఠాపురం మండలం జములపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ... రైతులు రసాయనిక వ్యవసాయానికి ప్రత్యామ్నాయంగా ప్రతీ రైతు తక్కువ ఖర్చుతో ప్రకృతి వ్యవసాయం విధానాన్ని అలవాటు చేసుకొని ఎరువులు, పురుగు మందులు వాడకుండా ఘన జీవామృతం, ద్రావజీవామృతం, వివిధ రకాల కషాయలతో పురుగులను, తెగుళ్లను నివారించుకోవచ్చన్నారు. తద్వారా అధిక స్థాయిలో ఖర్చులను తగ్గించుకోవడమే కాక ఆరోగ్య వంతమైన పంటలు పండుతాయన్నారు. ప్రస్తుతం రైతు సేవా కేంద్రాల సిబ్బంది ద్వారా ఈ-పంట నమోదు జరుగుతుందని సాగు చేసే ప్రతీ



రైతు పంట నమోదు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఈఒ మూర్తి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సిహెచ్ గంగారాజు పలువురు గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని యు.ఎస్.వుమెన్ కేర్, ఫెర్టిలిటీ క్లినిక్ ఆల్ట్రాసౌండ్, డే కేర్

**– రిజిస్ట్రేషన్లు సస్పెన్షన్‌కు కలెక్టర్ ఆదేశాలు**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** డిస్ట్రిక్ లెవల్ మల్టీ మెంబర్ అప్రోప్రియేట్ అథారిటీ, మరియు డిస్ట్రిక్ లెవల్ అడ్వైజరీ కమిటీ జిల్లా స్థాయి పీసీ, పీఎన్‌డీటీ సమన్వయ కమిటీ సమావేశం కలెక్టరేట్ కోర్టు హాలులో బుధవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం లో సృష్టి ఐ.వి.ఎఫ్. సెంటర్ హైదరాబాదు సంస్థకు కాకినాడ బ్రాంచిగా, డా.పి.నమ్రత డైరెక్టర్ గా కాకినాడలో నిర్వహిస్తున్న యు.ఎస్. విమెన్ %డ% ఫెర్టిలిటి క్లినిక్ కార్యకలాపాలపై కమిటీ సమీక్షించింది.

కాకినాడ డైరి ఫారం సెంటర్ కు చెందిన దంపతులు ఈ క్లినిక్ నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా ఐ.వి.ఎఫ్. చికిత్స చేస్తామని తమ నుండి రూ. 6,00,000/- మొత్తం వసులు చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, కాకినాడ వారికీ పిర్యాదు చేయగా జిల్లా కలెక్టరు వారి ఆదేశాల మేరకు జిల్లా స్థాయి కమిటీ ద్వారా విచారణ చేపట్టమని డిఎంహెచ్ తెలిపారు. ఈ మేరకు చేపట్టిన తనిఖీలకు సదరు ఫెర్టిలిటీ క్లినిక్ అందుబాటులో లేకుండా మూసి ఉందని, జారీ చేసిన షోకాజ్ నోటీసులకు సమాధానం ఇవ్వలేదని డియంహెచ్ఓ జిల్లా కలెక్టరుకు తెలియజేశారు. అలాగే ఈ సంస్థ ఎ.ఆర్.టి, సరోగసి చట్టం క్రింద రిజిస్ట్రేషన్ పొందలేదని డిఎంహెచ్ఓ తెలిపారు. డిస్ట్రిక్ లెవల్ మల్టీ మెంబర్ అప్రోప్రియేట్ అథారిటీ తనిఖీలకు అందుబాటులో లేకపోవడం, నోటీసులకు స్పందించక పోవడం, సరైన రిజిస్ట్రేషన్లు పొందని కారణంగా యు.ఎస్. విమెన్ & ఫెర్టిలిటి క్లినిక్ పి.సి.పి.ఎన్.డి. రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ మరియు స్కానింగ్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్‌లను 8 వారాలపాటు సస్పెన్షన్ చేసి తదుపరి చర్యలు చేపట్టాలని కమిటీ అధ్యక్షులు, జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ఎ.ఆర్.టి (అసిస్టెడ్ రిప్రొడక్టివ్ టెక్నాలజీస్), సరోగసీ మరియు పిసి & పిఎన్ డిటి యాక్ట్ ను పటిష్టంగా అమలు చేయడంతోపాటు తప్పనిసరిగా జిల్లా అప్రొప్రియేట్ ఆథారిటీ వద్ద నమోదు పొంది చట్టంలోని సూచనలను ఆసుపత్రులు ఖచ్చితంగా పాటించాలని, లేని పక్షంలో జరిమానా మరియు జైలు శిక్ష ఎదుర్కొనవలసి ఉంటుందని తెలిపారు. జిల్లా లోని ఏ ఆసుపత్రి గాని, డయాగ్నోస్టిక్ సెంటర్లుగాని రిజిస్టర్ కాకుండా ఎ.ఆర్.టి, సరోగసీ మరియు పిసి & పిఎన్ డిటి యాక్ట్ కేంద్రాలను నిర్వహించిన యడల చట్టం ప్రకారం శిక్షార్హులు అవుతారని అని ఆయన తెలియజేసినారు. కాకినాడ జిల్లాలో రిజిస్ట్రేషన్ కాకుండా కేంద్రాలను నిర్వహిస్తున్నట్లు గమనించినవారు జిల్లా పిసి & పిఎన్ డిటి యాక్ట్ టోల్ ఫ్రీ నెంబర్ : 1800 425 3365 మరియు వాట్సాప్ నెంబర్ 9494113365కు ఫోన్ ద్వారా గాని లేదా లిఖిత పూర్వకంగా గాని తెలియజేయాలని కలెక్టర్ కోరారు.

అలాగే ఇంట్రా యుటెరైన్ ఇన్‌సెమినేషన్ (ఐ.యు.ఐ) ప్రొసీజర్ లు కూడా ఎ.ఆర్.టి యాక్ట్ 2021 లెవెల్ 1 లోకి వస్తాయని, కావున సంబంధిత యజమాన్యాలు, ఈ ప్రొసీజర్ లను రిజిస్టర్ కాకుండా నిర్వహిస్తే శిక్షార్హులని తెలిపారు. గూగుల్, వాట్స్ యాప్, టెలిగ్రామ్, పోస్టర్‌లు, యూ ట్యూబ్, పామ్ ప్లేట్స్, గోడ పత్రికలు, హోర్డింగ్‌లు ద్వారా ఎ.ఆర్.టి, సరోగసీ రిజిస్టర్ కానీ సెంటర్‌లు ప్రకటనలు ఇవ్వడం చట్ట రీత్యా నిషేధమని, అలా ప్రకటనలు ఇచ్చినవారిపై ఎ.ఆర్.టి, సరోగసీ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేసారు. కాకినాడ జిల్లాలోని ఎ.ఆర్.టి, సరోగసీ మరియు పిసి & పిఎన్ డిటి యాక్ట్‌కి సంబంధించిన ఆసుపత్రుల యజమాన్యం, డయాగ్నోస్టిక్ సెంటర్ల నిర్వాహకులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిబంధనలను, ఆదేశాలను ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## జంతు హింస నివారణకు కఠిన చర్యలు

**– రాష్ట్రాల సహకారంతో జంతువుల సంక్షేమానికి మరిన్ని చర్యలు**

**– ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** జంతు హింస నివారణకు కేంద్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో జంతువులు సంక్షేమానికి మరిన్ని చర్యలు తీసుకుంటామని కేంద్రం తెలిపింది. జంతు హింసపై ప్రస్తుత చట్టాల అమలు స్థితి, శిక్షలు మరియు చర్యల గురించి బుధవారం కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ సహాయ మంత్రి ఎస్.పి. సింగ్ బఘేల్ లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. జంతు హింస నివారణ చట్టం, 1960 ప్రకారం మొదటి తప్పిదానికి కనీసం రూ.10 నుండి గరిష్టంగా రూ.50 వరకు జరిమానా విధిస్తున్నామని, మూడేళ్లలో మళ్లీ తప్పు చేస్తే రూ.25 నుండి రూ.100 వరకు జరిమానా లేదా మూడు నెలల వరకు జైలుశిక్ష లేదా రెండూ విధించబడతాయని తెలిపారు. గత ఐదేళ్లలో అఖిల భారత జంతు సంక్షేమ బోర్డు (ఎడబ్ల్యూబిఐ) దేశ వ్యాప్తంగా 4,589 ఫిర్యాదులను స్వీకరించి సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలకు పంపగా, వీటిలో 306 కేసులపై చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తరచూ జంతు సంక్షేమ ప్రచారాలు, శిక్షణ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు సంబంధిత సంస్థలకు, ఎన్‌జిఒ లకు ఆర్థిక సహాయం అందజేస్తున్నామని తెలిపారు. జంతు సంక్షేమంపై ప్రజలకు అవగాహన పెంపొందించేందుకు ప్రతి ఏడాది జనవరి 14 నుండి ఫిబ్రవరి 13 వరకు జంతు సంక్షేమ మాసం నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే కర్ణాటక రాష్ట్రంలో పులులు మరియు అడవి జంతువుల మరణాలపై అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ 2020 నుండి ఇప్పటివరకు 269 ఫిర్యాదులు అందాయని, 16 పులులు, 20 కోతుల చంపబడిన కేసుల్లో అరెస్టులు జరిగి, న్యాయ పరమైన చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.

## దొంగతనం కేసులో వ్యక్తి అరెస్టు

**దొంగలించబడ్డ సొమ్ము స్వాధీనం**




**గండేపల్లి,మేజర్‌న్యూస్ :** గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామంలో ఎన్.హెచ్ 16 ప్రక్కన ఉన్న ఒక ఇంట్లో జనవరి 2,2025 వ తేదీ పగటి వేళ ఎవరూ లేని సమయంలో ఇంట్లోకి ప్రవేశించి చోరికి పాల్పడిన కృష్ణా జిల్లా ఉయ్యూరు కు చెందిన అబ్దుల్ షబ్బీర్ ఏజ్ 19 సంవత్సరాలు అను ఆసామిని అరెస్ట్ చేసి చోరీ సొత్తు 9000/ ను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ముద్దాయిని గండేపల్లి ఎస్సై శివ నాగబాబు అరెస్టు చేసి గౌరవ కోర్టులో ప్రవేశపెట్టగా గౌరవ కోర్టు వారు 14 రోజుల రిమాండ్ విధించగా, పెద్దాపురం సబ్ జైలు కు తలరించడం జరిగిందని జగ్గంపేట సీఐ వైఆర్‌కె శ్రీనివాస్ తెలిపారు.

## వేముల దీవిలో సుపరి పాలన తొలి అడుగు



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్:** మండలంలోని వేములదీవి (ఈస్ట్ & వెస్ట్) గ్రామాలలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈసందర్భంగా పలుచోట్ల జరిగిన సమావేశాల్లో రామరాజు మాట్లాడారు. నరసాపురం మండల అధ్యక్షులు వాతాడి ఉమా మహేశ్వరరావు అధ్యక్షత వహిం చారు. ఈ కార్యక్రమంలో తిరుమాని తాతయ్య,పడ్డీ ముక్తేశ్వరావు, కౌరు సుబ్రమణ్యం,మైల జైరాం,మల్లాడి వీర వెంకట సత్యన్నారాయణ, మైల అమ్మాన్న, మైల లక్ష్మణ్ రావు, నాగిడి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# కొబ్బరి రైతులకు సాంకేతిక సామర్థ్య వృద్ధి కోసం అవగాహన కార్యక్రమం



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** బుధవారం స్థానిక సెంట్రల్ టోబాకో రీసెర్చ్ స్టేషన్ నందు కోకోనట్ డెవలప్మెంట్ బోర్డు ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ ఉద్యాన శాఖ సౌజన్యంతో కొబ్బరి రైతుల కోసం సాంకేతిక సామర్థ్యవృద్ధి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్, కోకోనట్ డెవలప్మెంట్ బోర్డు డా. మంజునాథ్ రెడ్డి, మాట్లాడుతూ కోకో బోర్డు అమలు చేస్తున్న పథకాలు, నాటే విత్తన వెరైటీల సమాచారం, నారుమడులు తయారీ, ఇన్సూరెన్స్ మరియు సాగు పద్ధతులపై సమగ్రంగా వివరించారు. జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎన్. మల్లికార్జున్ రావు మాట్లాడుతూ, కేంద్రం మరియు రాష్ట్రం నుండి రైతులకు అందుతున్న పథకాలు, అందుబాటులో ఉన్న మద్దతులపై వివరించారు. అలాగే జిల్లా మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏ. దుర్గేష్ మాట్లాడుతూ, జణదీ ద్వారా రైతులకు అందుతున్న సబ్సిడీలు, ఇన్సూరెన్స్, ఖీూాల స్థాపన ద్వారా పొందగలిగే ప్రయోజనాలపై స్పష్టతనిచ్చారు. కోకోనట్ డెవలప్మెంట్ ఆఫీసర్ హెచ్ ఎన్ . శరత్ మాట్లాడుతూ, జణదీ ట్రైనింగ్ కార్యక్రమాలు, హెల్త్ & లైఫ్ ఇన్సూరెన్స్, సబ్సిడీలపై వివరించారు. రైతులకు అనారోగ్య సమయంలో ఆర్థిక సహాయాన్ని ఎలా అందించగలమో, అందుకు ఉన్న అవకాశాల గురించి వివరించారు. ×జూా=- నిరిక్ష డైరెక్టర్ డా.ఎం.శేషు మాధవ్ మాట్లాడుతూ, కొబ్బరి చెట్టు 'కల్పవృక్షం'గా పిలవబడటానికి కారణాలు పేర్కొంటూ ఆరోగ్య ప్రయోజనాలు వివరించారు. డా.ఎ.కిరీటి, సీనియర్ సైంటిస్ట్, అంబాజీపేట హార్టికల్చర్ రీసెర్చ్ స్టేషన్ వారు కోకో సాగు యాజమాన్య పద్ధతులు, అందులో రకాలు, తెగుళ్ల నిరోధకత కలిగిన స్థానిక మరియు హైబ్రిడ్ వెరైటీల గురించి వివరించారు. ముఖ్యంగా కల్ప ప్రతిభ, డబుల్ సెంచరీ వంటి అధిక దిగుబడినిచ్చే రకాల ప్రాముఖ్యతపై రైతులు దృష్టి పెట్టాలని కోరారు. డా. నీరజ, సైంటిస్ట్, అంబాజీపేట ఎ=ూ వారు కొబ్బరిలో కలిగే తెగుళ్లు, వాటికి వ్యతిరేకంగా చేపట్టాల్సిన చర్యలపై స్పష్టతనిచ్చారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ, మోరంపూడి, కడియం, రాజానగరం, దేవరపల్లి, కొవ్వూరు మండలాల ఉద్యాన శాఖ అధికారులు, హార్టికల్చర్ విస్తరణ అధికారులు, గ్రామ ఉద్యాన శాఖ సహాయకులు పాల్గొన్నారు.

# గర్భిణీలు బ్రెస్ట్ ఫీడింగ్‌పై అవగాహన కలిగి ఉండాలి

– అంగన్వాడి సూపర్వైజర్ హసీనా



**పెరవలి, మేజర్ న్యూస్ :** గర్భిణీ స్త్రీలు అందరూ బ్రెస్ట్ ఫీడింగ్ పై అవగాహన కలిగి ఉండాలని అంగన్వాడీ సూపర్వైజర్ హసీనా అన్నారు. ఆగస్టు ఆరో తేదీ బుధవారం తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం కాకరపర్రు గ్రామంలో అంగన్వాడి సెంటర్ వద్ద జరిగిన తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అంగన్వాడి సూపర్వైజర్ హసీనా సమావేశానికి విచ్చేసిన గర్భిణీలకు పాలిచ్చే పిల్లల తల్లులకు బ్రెస్ట్ ఫీడింగ్ పై అవగాహన కల్పించారు. అంగన్వాడి కార్యకర్తలు హెల్పర్స్ కూడా ఈ విషయంపై పూర్తి అవగాహన కల్పించుకుని పిల్లల తల్లులకు అవగాహన కల్పించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పెరవలి సెక్టార్ సూపర్వైజర్ హసీనాతో పాటు అంగన్వాడీలు శ్రీ దుర్గ, ఆయాలు, ఆశాలు, ఏఎన్ఎంలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## జాబ్ మేళా ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యప్రభ..



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా బుధవారం నిర్వహించారు. ఈ జాబ్ మేళాకి ముఖ్యఅతిథిగా ప్రత్తిపాడు నియోజకవర్గ శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మీడియాతో మాట్లాడుతూ నిరుద్యోగ యువత ఈ మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని సుమారు పది కంపెనీలు పైగా ఈ జాబ్ మేళాలో పాల్గొనడం జరిగిందని, నిరుద్యోగం లేకుండా చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆమె అన్నారు. ఈ మేరకు స్కిల్ డెవలప్మెంట్ కోఆర్డినేటర్ ఎన్ సత్యవతి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి జాబ్ మేళాకు 10 కంపెనీలు పాల్గొనగా నిరుద్యోగ యువత 241మంది హాజరయ్యారన్నారు. 80 ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబి, ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి,కౌన్సిలర్లు బుదిరెడ్డి గోపి,మూది నారాయణ స్వామి, జ్యోతుల పెదబాబు, కళాశాల ప్రిన్సిపాల్ డా.కె ఎస్ ఎస్ రాజశేఖర్, కర్రోతు బాబ్జి, డి.ఎస్.డి. ఎం. కొండలరావు, తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 13న జాతీయ లోక్ అదాలత్

– జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** సెప్టెంబర్ 13వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌ను దృష్టిలో ఉంచుకొని, మోటారు వాహనాల యాక్సిడెంట్ కేసులను పెద్దఎత్తున పరిష్కరించి బాధితులకు తగిన పరిహారం అందించేందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చర్యలు చేపట్టిందనీ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ గంధం సునీత పేర్కొన్నారు. బుధవారం స్థానిక జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి కార్యాలయంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్.శ్రీలక్ష్మితో కలిసి వివిధ భీమా సంస్థల ప్రతినిధులు, ఆయా సంస్థల న్యాయవాదులు, బాధితుల తరఫున న్యాయవాదులతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత మధ్యవర్తిత్వం ద్వారా కేసులను పరిష్కరించడం వల్ల బాధితులకు త్వరితగతిన న్యాయం లభించదగిన మార్గమని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న మోటారు వాహనాల యాక్సిడెంట్ కేసులను గుర్తించి వాటి జాబితాను జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు త్వరగా అందజేయాలని భీమా సంస్థలకు సూచించారు. తదుపరి ముందస్తు లోక్ అదాలత్ సమావేశాల్లో భీమా సంస్థల ప్రతినిధులు, బాధితులు, ఇరు పక్షాల న్యాయవాదులు పాల్గొనాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ పేర్కొంది.

# తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

– సిడిపిఓ పూర్ణిమ



**గండేపల్లి, మేజర్‌న్యూస్ :** జగ్గంపేట ప్రాజెక్ట్ పరిధిలో గండేపల్లి మండలం మురారి అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా ర్యాలీనిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ పూర్ణిమ, మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు పడితే బిడ్డ జీవితాంతం పూర్తి ఆరోగ్యంగా ఉంటుందన్నారు. శిశువు మెదడు వృద్ధి చెందుతుందని, రోగనిరోధక శక్తి సామర్థ్యాలను కలిగి ఉంటుందన్నారు. పాలు ఇవ్వడం వలన తల్లికి రొమ్ము క్యాన్సర్ రాకుండా ఉంటుంది అని ఆరోగ్యం చేకూరుతుందన్నారు. వారోత్సవాలు సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ జాస్తి వసంత్ కుమార్ తల్లి మంగ, స్వచ్ఛందంగా 5 మంది గర్భవ తులకు సీమంతం చేశారు. ఈ కార్యక్రమంలో గండేపల్లి మెడికల్ అధికారులు, ఎమ్మెల్ హెచ్పి, ఏఎన్ఎం, సూపరవైజర్‌లు అమ్మాజీ, కరీమున్నిషా, అంగన్వాడీ టీచర్‌లు, పిల్లల తల్లులు, మహిళా పోలీస్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి అథ్లెటిక్స్‌లో ఆదిత్య పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రతిభ



**గండేపల్లి,మేజర్‌న్యూస్ :** సూరంపాలెం ఆదిత్యపాలిటెక్నిక్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు అవినాష్ కుమార్, శివ శంకర్, చరిత్ గుప్త,శివ, జ్యోతి, కావ్య, నాగేశ్వరి, దినేష్‌లు ఈ నెల 3వ తేదీన పెద్దాపురం ఎంఆర్.కాలేజీలో జరిగిన కాకినాడ జిల్లా అండర్-18 అథ్లెటిక్స్ సెలెక్షన్స్ పోటీలలో చక్కటి ప్రతిభ కనపర్చి ఈ నెల 9 మరియు 11వ తారీకులలో చీరాలలో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక అయ్యారని ఆదిత్య కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ టీ వి ఎస్ కుమార్ తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదిత్య పాలిటెక్నిక్ లో చదువుతో పాటు క్రీడలకు సమ ప్రాధాన్యత ఇస్తామని అందుకే తమ విద్యార్థులు క్రీడలలోను ప్రతిభ చూపుతున్నారని తెలియజేసారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్రీడలలో శిక్షణ ఇచ్చిన కోచ్‌లు బి.అనిల్ గౌతమ్ మరియు మురళి మోహన్ జష్ట్రలను అభినందించారు. ఈ సమావేశంలో పాలిటెక్నిక్ డీన్ ఏ వి మాధవరావు,అసోసియేట్‌డీన్‌పి.శ్రీనివాస్‌వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

### కొత్తగా 37 పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు

– ఆర్డీఓ కె.శ్రీరమణి



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పెద్దాపురం నియోజకవర్గంలో 37 నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించినట్లు పెద్దాపురం ఆర్డీఓ కె.శ్రీరమణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ ఎన్నికల కమీషన్, రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ప్రతీ పోలింగ్ స్టేషన్‌కు గరిష్ఠంగా 1150మంది ఓటర్లు మాత్రమే ఉండేలా పునర్వ్యవస్తీకరించాల్సి ఉందని ఆమె తెలిపారు. దీనిలో భాగంగా పెద్దాపురం నియోజకవర్గంలో ప్రస్తుత పోలింగ్ కేంద్రాల సంఖ్య 201కి గాను లోకేషన్ మార్పుకు 8 (ఆయా గ్రామాల పరిధిలోనే), పేరు మార్పునకు ప్రతిపాదించిన పోలింగ్ కేంద్రాలు 58 అని, కొత్తగా ప్రతిపాదించిన పోలింగ్ కేంద్రాలు సంఖ్య 37 అని, రేషనలైజేషన్ తరువాత ప్రతిపాదించిన పోలింగ్ కేంద్రాలు సంఖ్య 238 అని, పోలింగ్ కేంద్రాలను ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ప్రతిపాదించినట్లు ఆర్డీఓ పేర్కొన్నారు.